కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

• అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

ఇటిక్యాల, మే 8 : కాంగ్రెసోళ్లు చెప్పే కల్లిబొల్లి మాటలు నమ్మొద్దని.. కారు గుర్తుకు ఓటేసి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సూచించారు. బుధవారం మండలకేంద్రంలో స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో పర్యటించి.. ప్రజలకు నమూనా ఈవీఎంలో కారు గుర్తుకు ఓటు వేసే విధానాన్ని వివరించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కు అసెంబ్లీ ఎన్నికలకు మించిన మెజార్టీని అందించాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో జెడ్పీటీసీ హన్మంత్‌రెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ రంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్వర్‌రెడ్డి నాయకులు రాందేవ్‌రెడ్డి, కిశోర్, రవీందర్ రెడ్డి, శేఖర్‌రెడ్డి, యుగంధర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, గిడ్డారెడ్డి, కృష్ణసాగర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



ఇటిక్యాలలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

జోరుగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

వనపర్తి, మే 8 : నాగర్‌కర్నూల్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలిపించాలని కోరుతూ వనపర్తి పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని నాగవరం, కేడీఆర్ 32 వవార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు రవికుమార్, బీఆర్ ఎస్ నాయకులు సుధాకర్, వెంకటేశ్ గౌడ్, చిన్నారెడ్డి, సత్యం, మన్యం, వెంకటయ్య, నాగరాజు, కౌన్సిలర్ నాగన్న యాదవ్, చిలుక సత్యంసాగర్, వెంకటయ్య, నందిమల్ల గోపి, శివన్న, రమేశ్, కృష్ణయ్య, నిరంజన్, బీబీ, నసీమాబేగం, పద్మ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పెబ్బేరు పట్టణంలో..

పెబ్బేరు, మే 8: మండలంలో బీఆర్ఎస్ ప్రచారం కొనసాగుతున్నది. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు కోసం కారు గుర్తుకు ఓటేయాలని నాయకులు, కార్యకర్తలు బుధవారం మున్సిపాలిటీతో పాటు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్లడిగారు. మండల కేంద్రంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, పట్టణాధ్యక్షుడు దిలీప్‌రెడ్డి, కౌన్సిలర్లు, వార్డు బాధ్యులు తిరుగుతుండగా.. గ్రామాల్లో మండలాధ్యక్షుడు రాములు, జెడ్పీటీసీ పద్మ, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామాధ్యక్షులు ప్రచారం చేశారు.

అలంపూర్ మండలంలో..

అలంపూర్, మే 8: అలంపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎంపీ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు.

నేడు అలంపూర్‌లో రోడ్ షో..

అలంపూరు మున్సిపాలిటీలో ఎంపీ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఉదయం రోడ్‌షో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు వెంకట్రామయ్యశెట్టి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమ తెలిపారు. కార్యక్రమానికి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు, నాగర్‌కర్నూలు నియోజకవర్గం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

• ఆర్ఎస్‌పీ అభ్యర్థిత్వాన్ని బలపర్చాలి
• మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
• వనపర్తి పట్టణంలో జోరుగా ప్రచారం

వనపర్తి, మే 8 : కాంగ్రెస్ మాటాలు నమ్మి మరోసారి మోసపోవద్దని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను బలపర్చాలని పట్టణంలోని పోచమ్మ గుడి, నడిమిగేరి, రాయిగడ్డ, బ్రహ్మంగారివీధి, రాంనగర్ కాలనీల్లో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి కార్యకర్తలు కలిపి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని, మళ్లీ దొంగ హామీలతో వస్తున్న ఆ పార్టీని తరిమికొట్టాలన్నారు. మన ప్రాంత నాయకుడు, మన అభివృద్ధి కోసం పనిచేసే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించుకోవాలని కోరారు. వార్డుల్లో పర్యటిస్తూ ప్రజలను, వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ కారుగుర్తు ఓటు వేయాలని మాజీ మంత్రి అభ్యర్థించారు. ఈ సమయంలో ప్రజలు మాజీ మంత్రిపై పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. కాంగ్రెస్ ఆనాలోచిత నిర్ణయాలతో ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తంచేశారు. పంటలు ఎండిపోయి రైతులు చనిపోయినా..ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అబద్ధాలతో గదెనెక్కిన ఆ పార్టీకి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బడుగు,బలహీన వర్గాల పోరాట బిడ్డ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎంపీగా ఉంటేనే మనందరికీ ధైర్యంగా ఉంటుందని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన పోరపాటు చేయకుండా కేసీఆర్‌ను మళ్లీ గెలిపించుకుంటామని, పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్‌పీని గెలిపిస్తామని ప్రజలు మాజీ మంత్రికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, నియోజకవర్గ ఇన్‌చార్జి బైకాని శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పలుస రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి, నందిమళ్ల అశోక్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ, బండారు కృష్ణ, నాగన్నయాదవ్, కంచెరవి, కో ఆప్షన్ సభ్యుడు గులాం ఖాదర్, ఇమ్రాన్, తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, స్టార్ రహీం, రమేశ్, సయ్యద్ , జమీల్, గిరి, జోహేబ్, ఆఖిలేంద్ర, రాము, ఆరీఫ్,శ్రీను పాల్గొన్నారు.

వనపర్తి జిల్లాకేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

ఆర్ఎస్‌పీని మెజార్టీతో గెలిపించుకుందాం

ఖిల్లాఘణపురం, మే 8 : తెలంగాణ ప్రజల ప్రయోజనాలు, హక్కులను కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అండగా నిలవాల్సిన అవసరం ఉందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ ప్రత్యూష అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని అప్పారెడ్డిపల్లి, మల్కిమియాన్‌పల్లి, అమ్మాయిపల్లి, ఈర్లతాండ గ్రామాల్లో ఎంపీపీ కృష్ణానాయక్, సమన్వయకర్త నందిమల్ల అశోక్‌లతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల్లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించుకుందామని అందుకు ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, శంకర్‌గౌడ్, కృష్ణయ్య, శ్వేత, అమరేందర్ పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేస్తేనే మనగళం వినిపిస్తుంది

• బీఆర్ఎస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రంగస్వామి

కేటీదొడ్డి, మే 8 : కారు గుర్తుకు ఓటేస్తునే ఢిల్లీలో మన గళం వినిపిస్తుందని బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు రంగస్వామి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆయన మండలంలోని పాతపాలెంలో నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధావి, చదువు ఉన్న వ్యక్తి మనకు ఎంపీ అవుతుండటం మనందరి అదృష్టమన్నారు. కేసీఆర్ దీవెనలతో ఎంపీగా పోటీ చేస్తున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు మనమందరం మద్దతు పలకాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కృష్ణ, నాయకులు వెంకన్‌గౌడ్ ఉన్నారు.

బూడిదపాడులో ముమ్మర ప్రచారం

మల్దకల్, మే 8 : మండలంలోని బూడిదపాడులో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు ఎంపీటీసీ పెద్ద గోపాల్‌రెడ్డి, ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో తూంకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మహేశ్, తిమ్మప్ప, నాగరాజు, మల్లన్న పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగింపు

గద్వాల, మే 8 : పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునేందుకు 10వ తేదీవరకు గడువు పెంచినట్లు కలెక్టర్ సంతోష్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని సూచించారు.

బందోబస్తును పరిశీలించిన ఎస్పీ

వనపర్తి టౌన్, మే 8: ఈ నెల 11న వనపర్తి జిల్లా కేంద్రంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా పర్యటన సందర్భంగా పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో నిర్వహించే బహిరంగ సభ ఏర్పాట్లను ఎస్పీ రక్షితా మూర్తి బుధవారం పరిశీలించారు. సభ స్థల ప్రాంగణం, గ్యాలరీల ఏర్పాటు, హెలిప్యాడ్ ఏర్పాట్లను పరిశీలిస్తూ పలు సూచనలు చేశారు. అలాగే చిట్యాల శివారులోని మార్కెట్ యార్డులో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లను ఎస్పీ పరిశీలించారు. కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, డాక్టర్ సీఐ నాగభూషణం, అప్పలనాయుడు, ఎస్సైలు శ్రీనివాస్, జలందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష

• మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ

అమరచింత, మే 8 : బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పాలనే ప్రజలకు శ్రీరామరక్ష అని మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, మాజీ జెడ్పీటీసీ రాజేందర్‌సింగ్ పేర్కొన్నారు. పట్టణంలోని రాజవాలి దర్గాలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మంగళవారం మహబుబ్‌నగర్ ఎంపీగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి 10, 6 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఢిల్లీలో తెలంగాణ వాదం బలంగా వినపడలాంటే పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీల సంఖ్య ఎక్కువగా ఉండాలని, అప్పుడే కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేటాయిస్తుందన్నారు. అందుకని కారు గుర్తుకు ఓటేసి మన్నె శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నర్సింహులుగౌడ్, చిన్నబాల్‌రాజు, జింక రవి ఉన్నారు.

అబద్ధాలతో కాలం గడుపుతున్న కాంగ్రెస్

ఆత్మకూరు, మే 8 : సాధ్యంకాని హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో కాలం గడుపుతోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్ విమర్శించారు. మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఎంపీ ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, శ్రేణులు పాల్గొన్నారు.

అమరచింతలో ప్రచారం చేస్తున్న చైర్‌పర్సన్ మంగమ్మ

ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరో చెప్పాలి

• మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జానార్దన్‌రెడ్డి

వనపర్తి, మే 8 : దేశంలో పార్లమెంట్ ఎన్నికలు పూర్తి కావొస్తున్న ఇప్పటికీ ఇండియా కూటమి నేతలు వారిలో పీఎం అభ్యర్థి చెప్పుకొలేని పరిస్థితిలో ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జానార్దన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్కార ఘనందన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నారాయణలతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 11 వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానం నిర్వహించే బహిరంగ సభకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వస్తారని, ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డివెంకట్‌రెడ్డి, జిల్లా అధికారప్రతినిధి పెద్దిరాజు, నాయకులు బాశెట్టి శ్రీను, బండారు కుమారస్వామి, దాసరాజు ప్రవీణ్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ప్రవీ ణ్‌కుమార్, మండల అధ్యక్షుడు వెంకటేశ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మద్యం పట్టివేత

ఖిల్లాఘణపురం, మే 8 : మండలకేంద్రంలో నిర్వహించిన పోలీసుల తనిఖీల్లో 98.85లీటర్ల మద్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై శ్రీహరి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో భాగంగా బుధవారం విజయ్‌కుమార్ అనే వ్యక్తి వాహనంలో మద్యం తరలిస్తుండడంతో పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

వైద్య ఉద్యోగులకు శిక్షణ

వనపర్తి, మే 8 : వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎంపికైన ఉద్యోగులకు ఎంఎల్‌హెచ్‌ఏ, సీపీహెచ్సీ శిక్షణలో భాగంగా వివిధ అంశాలపై సైక్రియాటిక్ కేర్‌పై డాక్టర్ పుష్పలత, ఈఎన్‌టీపై డాక్టర్ అమృత అవగాహన కల్పించారు.

అంధకారంలో మదనాపురం

• 34గంటలపాటు విద్యుత్ అంతరాయం

మదనాపురం, మే 8 : మండల కేంద్రంలో 34 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో మదనాపురంలో అంధకారం నెలకొన్నది. మండలకేంద్రంలోని ఎస్సీకాలనీ, వడ్డెర కాలనీ, దేవాలయం వీధిలో విద్యుత్ అంతరాయం ఏర్పడినా అధికారులు స్పందించడం లేదంటూ ప్రజలు వాపోతున్నారు. అసలే వేసవికాలం ఉక్కపోతకు తట్టుకోలేక ప్రజలు అల్లాడిపోతున్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏనాడు ఇంతటి దుర్భర పరిస్థితి అనుభవించలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కరెంట్ కష్టాలు మొదలయ్యాయని ప్రజలు ఈసడించుకుంటున్నారు. సోమవారం రాత్రి 12:30గంటల సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురువడంతో మండల కేంద్రంలో విద్యుత్ అంతరాయం ఏర్పడింది. గ్రామ శివారులో 7 స్తంభాలు విరిగిపడడంతో మంగళవారం ఉదయం నుంచి విద్యుత్ అధికారులు మరమ్మతులు చేపట్టగా బుధవారం సాయంత్రం వరకు పూర్తిచేసి విద్యుత్ సరఫరా చేయడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

ఈదురు గాలులకు కూలిన షెడ్

గట్టు, మే 8 : గట్టు–మాచర్ల మధ్యలో మారెమ్మ అమ్మవార్ల గుడి సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న రైస్ మిల్ కిర్‌బీ షెడ్ మొత్తం భారీ ఈదురు గాలులకు మంగళవారం రాత్రి కూలిపోయింది. గట్టుకు చెందిన అంబూసా రైస్‌మిల్ నిర్మాణాన్ని చేపడుతున్నాడు. కాగా రాత్రి వీచిన గాలులకు షెడ్ పూర్తిగా కూలిపోయింది. మొత్తం ఆస్తినష్టం రూ.45లక్షల వరకు ఉంటుందని అంచనా. కాగా షెడ్ నిర్మాణాన్ని డీవీఆర్ ఫాబ్రికేషన్ కంపెనీ నిర్మిస్తోంది. కంపెనీ ప్రతినిధులు కూలిపోయిన షెడ్‌ను బుధవారం పరిశీలించారు.

500 ఈతచెట్లు దగ్ధం

అయిజ, మే 8: మండలంలోని బైనపల్లిలో 3ఎకరాల విస్తీర్ణంలో పెంచిన ఈతచెట్లు బుధవారం మధ్యాహ్నం అగ్నికి ఆహుతయ్యాయి. పులికల్, బైనపల్లి, రాజాపురం గ్రామాలకు చెందిన గీతాకార్మికులు ఈతవనాలను పెంచుకుని జీవనం సాగిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు ఈతచెట్లకు నిప్పు పెట్టి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయమై గురువారం పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు గీతాకార్మికులు రంగస్వామి గౌడ్, తిమ్మప్ప గౌడ్, నర్సింహులు గౌడ్, గిరన్న గౌడ్, శివన్న గౌడ్ తెలిపారు.

గట్టు సమీపంలో కూలిపోయిన రైస్‌మిల్ వర్క్‌షెడ్

మట్టి టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

అయిజ, మే 8: మున్సిపాలిటీలోని పర్థిపురం సమీపంలోని గుట్టు నుంచి మట్టిని తరలిస్తున్న టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా రాత్రింభవళ్లు టిప్పర్లతో మట్టిని తరలిస్తుండడంతో పర్థిపురం కౌన్సిలర్ శ్రీరాములు ఆధ్వర్యంలో గ్రామస్తులు మట్టి తరలిస్తున్న ప్రాంతానికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు పర్థిపురం గుట్టుకు చేరుకుని మట్టి తరలిస్తున్న వాహనాలకు మైనింగ్ అధికారుల అనుమతులు ఉండడంతోనే మట్టి తరలింపునకు అనుమతించామని గ్రామస్తులకు వివరించారు. దీంతో గ్రామస్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. కార్యక్రమంలో గ్రామస్తులు బీసన్న, ఈశ్వరన్న యాదవ్, సీతన్న గౌడ్, తిరుమలేశ్, ఆంజనేయులు, కిష్టన్న పాల్గొన్నారు.

బాలుడిపై వీధికుక్కల దాడి

గట్టు, మే 8 : మండలంలోని తప్పెట్లమొర్సులో వీధికుక్కలు బుధవారం బాలుడిపై దాడి చేశాయి. బాధితుల కథనం ప్రకారం బాలుడు హరి కిరాణం షాపునకు వెళ్తుండగా ఓ కుక్క దాడిచేసింది. బాలుడు తప్పించుకునే ప్రయత్నం చేయగా అక్కడే ఉన్న కుక్కలన్నీ బాలుడిపై దాడికి ప్రయత్నించాయి. స్థానికులు కుక్కలను తరమడడంతో అక్కడి నుంచి వెళ్లిపోయాయి. కాగా కుక్కల దాడిలో హరికి కాలికి తీవ్ర గాయమైంది. కాగా బాలుడిని చికిత్స కోసం దవాఖానకు తరలించారు.

BEFORE THE ADMINISTRATOR GENERAL-STATE SUCCESSION COURT (FOR THE STATE OF TELANGANA)

C.A. No. 4 OF 2024

Between:

1.Smt. Harijana Swapna, W/o. Late H. Raju, Aged 31 yrs., Occu: House wife, R/o. H.N. 22-22/14/6, Rajiv Gruha Kalpa, Indrareddy Colony, Shamshabad, Rangareddy District.

2. Harijana Akshay, S/o. Late H. Raju, Aged 15 yr., Minor, Occu: Student, Rep. by its natural Guardian Mother Smt. H.Swapna, R/o. H.N. 22-22/14/6, Rajiv Gruha Kalpa, Indrareddy Colony, Shamshabad, Rangareddy District. .... **Petitioners.**

(Petitioner No.1 is the wife and Petitioner No.2 is son of the deceased).

And

1. The Telangana State Road Transport Corporation, Rep. by its Depot Manager, Mhdipatnam Deport, Mehdipatnam, Hyderabad.

2. Harijana Nagamma, W/o. Late Chinna Kesaram, Aged 70 yrs., Occu: House Wife, R/o. City Thandrapadu Village, Aija Mandal, Jogulamba Gadwal District.

3. All Concerned. .... **Respondents.**

NOTICE

The above named Petitioners have filed the above C.A. for grant of succession certificate U/s. 29 of the Administrator General Act, 1963 for an amount of Rs. 9,54,000/- standing in the name of the deceased Sri H. Raju S/o. Late Chinna Kesaram to be effected by the 1st and 2nd respondents. The said C.A. stands posted on 07-06-2024 at 11.00 AM if any body have got any objection for grant of the above relief in favour of the said petitioners they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the rules.

By order of the Administrator General Court,
VENKAT REDDY KODUMURY,
Advocate for the Petitioners
R/o. H.No. B20-F/1, Vijayanagar Colony, Hyderabad-57. Mobile No. 9440586816

Form C-1

(For Candidate publish in Newspapers, TV.)

Declaration about criminal cases.

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate: **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA, Son of Late B.R.SAVARANNA aged 57 Years, resident of H.No.1-61, Santhosh Nagar, Aalampur, Jogulamba Gadwal District, Telangana- 509152**

Name of political party : **BHARAT RASHTRA SAMITHI (BRS)**

(Independent candidates should write " Independent" here)

Name of election : **General Elections to House of People - 2024.**

Name of Constituency :**12-NAGARKURNOOL (SC) Parliamentary Constituency, TELAGNANA**

I, **Dr.PRAVEEN KUMAR REPALLE SIVA** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl No.	(A) Pending criminal cases			
	Name of Court	Case No. and Dated	Status of Case(s)	Section (s) of Acts concerned and brief description of offence(s)
1)	Not Applicable	FIR No.90/2023, Bejjur Police Station, Kumarambheem Asifabad District	Case is under investigation.	U/s.188 of IPC. It is alleged that, conducted public meeting at munjampally village and violated model code of conduct.
2)	Not Applicable	FIR No.221/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District.	Case is under investigation.	U/s.188 of IPC r/w 7 RIA. It is alleged that entered into Mehraj Mosque and conducted meeting and violation of model code of conduct.
3)	Not Applicable	FIR No.234/2023, KagaznagarTown Police Station, Kumarambheem Asifabad District.	Case is under investigation.	U/s.395, 307, 427, 171-F, r/w 34 of IPC. It is alleged that, stopped vehicle of the complainant and damaged vehicle, snatched 25,000/- and attempted to kill.
4)	Not Applicable	FIR No.348/2023, Suryapet TN Police Station, Suryapet District.	Case is under investigation.	U/s.143, 341, 188, r/w 149 of IPC. It is alleged that, being a member of an unlawful assembly,conducted rally with BSP party flags beyond the permitted route.
5)	Not Applicable	FIR No.144/2021, Karimnagar III Town Police Station, Karimnagar District.	Case is under investigation.	U/s.153-A, 295-A, 298, r/w 34 of IPC. It is alleged that promoting enmity between different groups on ground of religion, race, place of birth, residence, language etc., and doing acts prejudicial to maintenance of harmony.

(B) Details about cases of conviction for criminal offences

Sl No.	Name of Court & date(s) of order(s)	Description of offences(s) & punishment imposed	Maximum Punishment Imposed
1	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-
2	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-
3	-Not Applicable-	-Not Applicable-	-Not Applicable-

Sd/-
Dr.PRAVEEN KUMAR REPALLE SIVA

కంపెనీ లోగోలతో

రైతులకు టోకరా

గద్వాల అర్బన్, మే 8 : నాసిరకపు వ్యవసాయ పరికరాలను తయారు చేసి రైతులకు విక్రయించి డబ్బులు లాగుతున్న ఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్నది. టెక్స్‌మో కంపెనీ ప్రతినిధుల కథనం ప్రకారం జిల్లా కేంద్రంలో లక్ష్మీనారాయణ ఇంజినీరింగ్ షాపులో టెక్స్‌మో గోల్డ్ పేరు మీద షాపు నిర్వాహకుడు విజయ్‌కుమార్‌రెడ్డి నాసిరకపు వ్యవసాయ పరికరాలు తయారు చేసి విక్రయాలు జరుపుతున్న విషయాన్ని తెలుసుకున్న కంపెనీ ప్రతినిధులు సలీం, నాగరాజు బుధవారం షాపు వద్దకు వెళ్లి షాపుతో పాటు గోదాంలను పరిశీలించారు. ఈ క్రమంలో గోదాంలో టెక్స్‌మో గోల్డ్ పేరుతో వ్యవసాయ నాసిరకపు పరికరాలు కనిపించడంతో కంపెనీ నిర్వాహకులు షాపు నిర్వాహకుడితో ఈ వస్తువులు ఎక్కడి నుంచి సరఫరా చేస్తున్నారని ఆరా తీశారు. ఈ సందర్భంగా షాపు నిర్వాహకుడు పొంతన లేని సమాధానం తెలియజేయడంతో గద్వాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై గద్వాల సీఐ భీమ్ కుమార్‌ను వివరణ కోరగా..టెక్స్‌మో కంపెనీ నిర్వాహకులు ఫిర్యాదు చేశారని విచారణ చేస్తున్నట్లు తెలిపారు. విచారణ అనంతరం పూర్తి విషయాలను వెల్లడిస్తామన్నారు.

మారని వైద్య సిబ్బంది

గద్వాల అర్బన్,మే 8 : ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వ దవాఖానలో అన్ని వసతులు కల్పిస్తుంటే వైద్యులు, సిబ్బందిలో తీరులో ఎలాంటి మార్పు రావడం లేదు. ఇందుకు బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన ఘటనే నిదర్శనం. మల్దకల్ మండలంలోని మేకలసోంపల్లి గ్రామానికి చెందిన మునిస్వామి తన కూతురు ఇందు అనారోగ్యానికి గురికాగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షించి సెలెన్ పెట్టి చికిత్స అందిస్తున్నారు. ఈ క్రమంలో దవాఖాన సిబ్బంది పాపకు రక్త పరీక్షలు చేయించకరావాలని ఎలాంటి వివరాలు చెప్పాకుండా రక్తం తీసి ట్యూబ్‌లో ఇచ్చారు. రోగి తండ్రి రక్తం ట్యూబ్ తీసుకొని ప్రైవేట్ ల్యాబ్‌ల వద్దకు వెళ్తే ల్యాబ్ నిర్వాహకులు ఎలాంటి పరీక్షలు రాయలేదు...ఏ పరీక్షలు చేయాలని రోగి తండ్రి అడిగారు. దవాఖాన సిబ్బంది రక్తం తీసి ఇచింద్రు...బయట మా వాళ్లు చేస్తారు...పో. అని ఏమి చెప్పకుండా పంపించారని తెలియచేశాడు. ఈ ఘటనపై సానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రెండు రోజుల కిందటే ఎమ్మెల్యే బండ్ల దవాఖానకు వెళ్లి వైద్యులు, సిబ్బందిని తీరు మార్చుకోవాలని హెచ్చరించినా బుద్ధిరాలేదా అని ప్రశ్నించారు. ఈ విషయంపై దవాఖా